
ప్రజాస్వరం
PRAJASWARAM
తెలుగు దినపత్రిక
Bullet
Edition
గురువారం 22 జనవరి 2026
www.prajaswaramdailly.com
3 PM

# పీవీ సింధు.. రికార్డు

## కెరీర్‌లో 500 మ్యాచ్ విజయాలు

ఇండోనేషియా, ప్రజాస్వరం
భారత బ్యాడ్మింటన్ క్రీడాకారిణి పీవీ సింధు తన కెరీర్‌లో 500 మ్యాచ్ విజయాలు సొంతం చేసుకుంది. ఈ ఘనత సాధించిన ఆరో వుమెన్స్ సింగిల్స్ షట్లర్‌గా, తొలి భారతీయురాలిగా రికార్డ్ సృష్టించింది. దీనికి ఇండోనేసియా సూపర్ 500 టోర్నమెంట్ ప్రీక్వార్టర్ ఫైనల్స్ వేదికైంది. గురువారం ఈ పోరులో ఆమె డెన్మార్క్‌కు చెందిన లైన్ హోజ్‌మార్క్ జాయర్‌ఫెల్డ్‌ను ఓడించింది.



# 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం

## డబ్ల్యూఈఎఫ్ ఎండీ జెరెమీ జర్గెన్స్‌తో భేటీ సీఎం రేవంత్ రెడ్డి

## దావోస్ లో తెలంగాణ పెవిలియన్ కీలక సమావేశం

దావోస్, ప్రజాస్వరం
డబ్ల్యూఈఎఫ్ ఎండీ జెరెమీ జర్గెన్స్‌తో భేటీ సీఎం రేవంత్ రెడ్డి అయ్యారు. హైదరాబాద్‌లో డబ్ల్యూఈఎఫ్ ఫాలో-అప్ సదస్సు నిర్వహణకు ప్రతిపాదన చేశారు. ప్రతి ఏడాది జూలైలో ఫాలో-అప్ ఫోరం నిర్వహణపై చర్చించారు. "తెలంగాణ రైజింగ్ 2047 విజన్" ను డబ్ల్యూ ఈఎఫ్కు సీఎం వివరించారు. 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యంపై రోడ్ మ్యాప్ వివరించారు. తెలంగాణ విజన్‌కు భాగస్వామ్యంగా నిలుస్తామని డబ్ల్యూఈఎఫ్ హామీనిచ్చింది. హైదరాబాద్‌లో ప్రతిభావంతమైన మానవ వనరులపై ప్రశంసలు ఇచ్చింది. సీ4ఐఆర్(నాలుగో పారిశ్రామిక విప్లవ కేంద్రం) తెలంగాణ పురోగతిపై సంతృప్తి వ్యక్తం చేసింది. భారత్‌లో తొలి థీమాటిక్ సీ4ఐఆర్గా తెలంగాణ గుర్తింపు పొందింది.





# ఝార్ఖండ్‌లో భారీ ఎన్‌కౌంటర్

## 15 మంది మావోయిస్టులు మృతి

## పశ్చిమ సింగ్భూం జిల్లాలోని అటవీ ప్రాంతంలో ఎదురుకాల్పులు

## ఇంకా కొనసాగుతున్న కాల్పులు

ఝార్ఖండ్ , ప్రజాస్వరం
ఝార్ఖండ్ లో భారీ ఎన్ కౌంటర్ జరిగింది. గురువారం పశ్చిమ సింగ్భూం జిల్లాలోని అటవీ ప్రాంతంలో భద్రతా బలగాలు, మావోయిస్టుల మధ్య ఎదురు కాల్పులు చోటుచేసుకున్నాయని పోలీసులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో ఇప్పటివరకు 15 మంది మావోయిస్టులు మృతి చెందినట్లు సమాచారం. కిరీబురు పోలీస్ స్టేషన్ పరిధిలో సారండా అటవీ ప్రాంతంలో ఇరువరాల మధ్య ఈ ఎన్ కౌంటర్ ప్రారంభమైంది. ఇంకా కాల్పులు కొనసాగుతున్నాయని పోలీసులు మీడియాకు వెల్లడించారు.

### మృతుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు పతిరామ్ మాంజీ

మృతుల్లో సెంట్రల్ కమిటీ సభ్యుడు పతిరామ్ మాంజీ ఉన్నట్లు సమాచారం. పతిరామ్ మాంజీపై రూ.5 కోట్ల రివార్డు ఉంది.

## రెండు లైన్లు చదివి

# కర్ణాటక గవర్నర్ వాకౌట్

## ప్రసంగంలో కేంద్ర ప్రభుత్వంపై విమర్శించే అంశాలు

## ముందుగానే ఆక్షేపించిన థావర్‌చంద్ గహ్లోత్

## ఆయన రాజ్యాంగబద్ధంగా వ్యవహరించలేదు : సీఎం సిద్ధరామయ్య



బెంగళూరు, ప్రజాస్వరం
కొత్త ఏడాదిలో కర్ణాటకలో తొలి అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ప్రభుత్వం సిద్ధం చేసిన ప్రసంగ ప్రతులను గవర్నర్ థావర్‌చంద్ గహ్లోత్ చదవకుండా పక్కన పెట్టారు. 'ఈ రాష్ట్రం ప్రగతి మార్గంలో నడుస్తోంది.. సమావేశాలు విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా' అంటూ రెండు లైన్లలో తన ప్రసంగాన్ని ముగించారు. అనంతరం సభ నుంచి వెళ్లిపోయారు. "క్యాబినెట్ సిద్ధం చేసిన ప్రసంగాన్ని చదవకుండా తాను సిద్ధం చేసుకున్న ప్రసంగాన్ని గవర్నర్ చదివారు. ఆయన రాజ్యాంగబద్ధంగా వ్యవహరించలేదు. దీనిపై మేం నిరసన తెలియజేయనున్నాం. అలాగే సుప్రీంకోర్టును ఆశ్రయించే అంశాన్ని పరిశీలిస్తున్నాం" అని సిద్ధరామయ్య స్పందించారు. కేంద్ర ప్రభుత్వాన్ని విమర్శించే అంశాలతో తన ప్రసంగాన్ని సిద్ధంచేసిన తీరును ఆయన ముందుగానే ఆక్షేపించారు. దాంతో గురువారం అసలు ఆయన సభకు వస్తారా? రారా? అనే ఉత్కంఠ కనిపించింది. అయితే ఎట్టకేలకు సభకు వచ్చిన ఆయన్ను సీఎం ఆహ్వానించారు. దాంతో ఆ ప్రసంగంపై అభిప్రాయభేదాలు పరిష్కారం అయ్యాయనే అభిప్రాయం కలిగింది. కానీ కొద్దిసేపటికే అలాంటిది ఏమీ లేదని అర్థమైంది. ఆయన కేవలం రెండులైన్లు చదివి సభ నుంచి వెళ్లిపోయారు.

# నైనీ కోల్ మైన్స్ టెండర్ నోటిఫికేషన్ రద్దు

## షెడ్యూల్ ప్రకారం గురువారం సాయంత్రం ప్రారంభం కావాల్సిన బిడ్డింగ్

## సింగరేణి పాలకమండలికి కేంద్ర బొగ్గు గనుల శాఖ ప్రశ్నలు

ఒడిశా, ప్రజాస్వరం
ఒడిశాలోని నైనీ బొగ్గు గని టెండర నోటిఫికేషన్ ను రద్దు చేస్తున్నట్లు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్ సీసీఎల్) తాజాగా ప్రకటించింది. పాలనాపరమైన కారణాల వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నైనీ కోల్ మైన్స్ టెండర్ల విషయంలో ఇటీవల తీవ్ర ఆరోపణలు రావడంతో తెలంగాణ ఉప ముఖ్యమంత్రి, గనుల శాఖ మంత్రి భట్టి విక్రమార్క స్పందించి టెండర్లు రద్దు చేస్తున్నట్లు ఇటీవల ప్రకటించారు. షెడ్యూల్ ప్రకారం గురువారం సాయంత్రం 5 గంటల నుంచి బిడ్డింగ్ ప్రక్రియ ప్రారంభం కావాల్సి ఉండగా టెండర్ రద్దు చేస్తున్నట్లు ఎస్ సీసీఎల్ ప్రకటించింది. మరోవైపు, నైనీ బొగ్గు బ్లాక్ టెండర్ల విషయంలో కేంద్ర బొగ్గు గనుల శాఖ సింగరేణి పాలకమండలిని ప్రశ్నించింది. టెండర్ల విషయంలో అవినీతి ఆరోపణలు ఎందుకు వస్తున్నాయని, సైట్ విజిట్ ధృవీకరణ పత్రాలు ఎందుకు ఇవ్వడం లేదని సంయుక్త కార్యదర్శి సంజయ్ కుమార్ నిలదీశారు. టెండర్ల ప్రక్రియ ఇంకా ప్రారంభం కాలేదని, నిబంధనలు, టెండర్లపై పాలక మండలిలో చర్చించి మరోసారి నిర్ణయం తీసుకుంటామని సింగరేణి అధికారులు వివరణ ఇచ్చారు.





# రాయదుర్గంలో హైడ్రా కూల్చివేతలు

రాయదుర్గం, ప్రజాస్వరం
హైదరాబాద్ లోని రాయదుర్గంలో హైడ్రా కూల్చివేతలు చేపట్టింది. టెలికాంనగర్ సర్వేనెంబర్ 91 లో నిర్మాణాలను ఈ కూల్చివేసింది. 2000 గజాల్లో ఉన్న టెలికాంనగర్ పార్క్ లో అక్రమంగా గుడిసెలు వెలిశాయి. స్థానికుల ఫిర్యాదు మేరకు గుడిసెలను తొలగించింది. 30 ఏళ్లుగా అక్కడే ఉంటున్నామని బాధితులు తెలిపారు. పోలీస్ భద్రత మధ్య ఆక్రమణలు తొలగించింది.

## మేడారం జాతరలో

# హెలికాప్టర్ రైడ్స్ షురూ

## ఒక్కొక్కరికీ రూ.48 వేల చార్జి

## 31 వరకు సేవలు

## ఉదయం 8 నుంచి సాయంత్రం 5.20 వరకు సేవలు

మేడారం, ప్రజాస్వరం
మేడారం వచ్చే భక్తులకు గురువారం నుంచి హెలికాప్టర్ రైడ్స్ అందుబాటులోకి రానున్నాయి. పడిగాపూర్ వద్ద హెలిప్యాడ్ ఏర్పాటుచేశారు. 6–7 నిమిషాల పాటు జాతర విహంగ వీక్షణ జాయ్ రైడ్ కు ఒక్కొక్కరికి రూ.48,00 ఛార్జ్ వసూలు చేయనున్నారు. హనుమకొండ నుంచి మేడారం జాతర వీక్షణం అప్ డౌన్ కు కలిపి రూ.35,999 ఛార్జ్ చేయబోతున్నారు. ఈనెల 31 వరకు హెలికాప్టర్ సేవలు అందుబాటులో ఉండనున్నాయి. ఉ.8 గంటల నుండి సాయంత్రం 5:20 వరకు అందుబాటులో హెలికాప్టర్ రైడ్స్ ఉంటాయి.

